# కథలు చెప్పే కళ్ళు

రావినూతల సువర్ణాకన్నన్




ఎవరో గొల్లున ఏడుస్తున్నట్టయితే లేవబోయాను. అంతా కటిక చీకటి. ఒళ్ళంతా సమ్మెటలతో కొట్టినట్టు ఏదో బాధ!

"కదలకు కృష్ణా! డాక్టరుగారు నీకు నిద్రకి ఇంజక్షను ఇచ్చారు. హాయిగా నిద్రపో!" మృదువుగా వినిపించింది పెద్దక్క గొంతు. నేను ఆశ్చర్యపోయాను.

"నాకు ఇంజెక్షనేంటి? అయినా ఢిల్లీ నుంచి నువ్వెప్పుడొచ్చావక్కా? ఇంత చీకటిగాఉందేవిటి? కరెంటు పోయిందా? ఆ ఏడుపులేవిటి?" అన్నాను ఆదుర్దాగా. నా గొంతు నాకే వినిపించనంత పీలగా ఉంది.

"నువ్వు వస్తున్న ట్రెయిన్ యాక్సిడెంట యింది. చాలా మంది చచ్చిపోయారు. కాళ్ళూ చేతులూ పోయినవాళ్ళు మృత్యువుతో పోరాడుతున్నారు. మా అదృష్టం కొద్దీ నీకేం కాలేదు" నా తల నిమురుతూ గద్గద స్వరంతో అంది అక్క.

అప్పుడు గుర్తొచ్చింది నాకు నేను వైజాగ్ నుంచి వస్తుండగా ట్రెయిన్ యాక్సిడెంట్ అవ్వడం, అప్పర్ బెర్త్‌మీద పడుకున్న నేను కింద పడడం, జనం హాహాకారాలు వినిపించడం, తర్వాత స్పృహ పోవడం.

"మై గాడ్! నా కాళ్ళూ చేతులూ పోలేదు కదా! కళ్ళు... అవును... చీకటి... అంటే నా కళ్ళు..." ఒణికిపోయాను.

"కృష్ణా! నీకేం కాలేదు. కాకపోతే గాయాలు బాగా అయ్యాయి. అందుకే, నీకు మత్తు ఇంజెక్షన్లు ఇస్తున్నారు" అంది అనునయంగా అక్క.

"మరి... నా కళ్ళు... నా కళ్ళకీ కట్టేమిటి?"

"నీ కళ్ళకి దెబ్బలు తగిలాయి. కానీ సమయానికి ఆపరేషన్ చేశారు. నీకు తప్పకుండా చూపొస్తుంది. ఇవాళే నీ కట్లు విప్పుతారు. నిశ్చింతగా పడుకో నాన్నా!..." అంది అక్క.

"ఇవాళా? అంటే యాక్సిడెంటయి..."

"పదిహేను రోజులయింది. కానీ, నువ్వు గాయాల మూలంగా పడే బాధ చూళ్ళేక ఇంజెక్షన్లిస్తున్నారు. ఇంక మాట్లాడకు..." కాస్త గట్టిగానే అంది అక్క.

నలుగురు ఆడపిల్లల తరువాత పుట్టిన నేనంటే ఇంట్లో అందరికీ అమిత గారాబం. మా పెద్దక్కకయితే చెప్పక్కర్లేదు. అందుకేనేమో! విచ్చలవిడితనానికి అలవాటు పడ్డాను. పదేళ్ళప్పుడే చాటుగా సిగరెట్లు కాల్చేవాడ్ని. నూనుగు మీసాలు రాకుండానే అమ్మాయిల్ని అల్లరి పెడుతుండేవాడ్ని. కలవారి పిల్లాడ్ని,



## పరిస్థితుల ప్రభావం

అచ్చ తెలుగు భామ లయకు ప్రస్తుతం టాలీవుడ్‌లో మంచి ఆఫర్స్ వస్తున్నాయి. దీనికి కారణం లయ ఎక్స్‌పోజింగ్ చెయ్యడానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడమే అన్న విషయం తెలిసిందే. గ్లామరస్‌గా నటించడానికి ఒప్పుకున్నందుకు నీకు బాధగా అనిపిస్తోందా అని ప్రశ్నిస్తే, లేదు అని ఠక్కున సమాధానం ఇచ్చింది. ఈరోజుల్లో ఎక్స్‌పోజింగ్ చెయ్యడం కూడా నటనలో ఒక భాగమయిపోయింది. సినిమాల్లోకి వచ్చాక అలా నటిస్తాను, ఇలా నటిస్తాను అంటే కుదరదు కదా! నిర్మాత, దర్శకులకు అనుగుణంగా మనల్ని మనం మలుచుకోవాల్సి వస్తుంది. అంతా పరిస్థితుల ప్రభావం అంటూ వేదాంతం ఒలకపోసింది.

అందంగా వుంటాను కాబట్టి చాలా మంది అమ్మాయిలు కూడా నేనంటే యిష్టపడేవారు. నేను మిగతావాటిలో ఎలా ఉన్నా చదువులో మాత్రం ముందే ఉండేవాణ్ని. అందుకే ఎం.టెక్ చేసి ఓ పెద్ద కంపెనీలో ఇంజనీరుగా ఉంటూ ఆపీసు పని మీద వైజాగ్ వెళ్ళొస్తూ ఈ యాక్సిడెంటుకి గురయ్యాను.

పూర్తిగా తెల్లారాక హాస్పిటల్‌లో సందడి పెరిగింది. అక్క నాకు మొహం తుడిచి కాఫీ తాగించింది. ఇంక అవసరం లేదనుకున్నారేమో మత్తు ఇంజెక్షన్ లాంటివేం ఇవ్వలేదు.

ఆ సమయంలోనూ నాకు నా గర్ల్‌ఫ్రెండ్స్ నీరు, పల్లవి గుర్తొచ్చారు. వాళ్ళని గురించి అక్కకు కూడా తెలుసు.

"అక్కా! నీరు వాళ్ళొస్తున్నారా?" అన్నాను నసిగినట్టు. అక్క మొహం గంభీరంగా అయిపోయింది.

"వచ్చారు. మొదటి రోజొచ్చి నీకు కళ్ళు పోయాయని తెలిసి నాలుగు సానుభూతి మాటలు చెప్పి పోయారు. మళ్ళీ అతీగతీ లేరు" అంది కాస్త కఠినంగా.

నేను మౌనంగా ఉండిపోయాను. నాకీ ఆడపిల్లల సంగతి తెలుసు. మాకు దండిగా ఆస్తిపాస్తులున్నప్పుడు నా చుట్టూ ఈగల్లా మూగారు. డాడీకి వ్యాపారంలో నష్టం వచ్చి ఇళ్ళూ వాకిళ్ళు పోయాక తొంగిచూడ్డం కూడా మానేశారు. నా హోదా చూసి చేరినవాళ్ళు మాత్రం నా కళ్ళు పోయాయంటే జారుకోకుండా ఉంటారా?" అనుకున్నాను భారంగా. అసలు చిన్నప్పటి నుంచీ నేను సౌందర్యారాధకుణ్ణి. కనిపించిన అందాలని చూడకుండా కళ్ళు మూసుకునే అవివేకిని కాను. అది తెలిసీ మా మేనమామ కూతురు సీతనంటకట్టి తేలిగ్గా ఊపిరి తీసుకున్నారు. పెళ్ళయితే చేశారు గానీ బైట నా ఆనందాలకి ఆనకట్ట వేయగలిగారా? విసిగిపోయిన సీత ఏడాది క్రితమే పుట్టింటికెళ్ళిపోయింది. చెప్పద్దూ... ఇప్పుడు మరింత హాయిగా ఉంది. ఇంటికెప్పుడెళ్ళినా అడిగేవాళ్ళుండరు. అయినా, ఇవాళ వాళ్ళంతా గుర్తొస్తున్నారేవిటి అనుకుంటూ నిద్రకుపక్రమించాను.

అనుకున్న టైమ్‌కి నా కళ్ళకి కట్టు విప్పారు. నాకు చూపు వచ్చింది. అంటే నేను మామూలుగా అయిపోయాను. ఆనందంతో ఉక్కిరిబిక్కిరి అయిపోయాను.

"థాంక్స్ డాక్టర్! నాకు చూపునిచ్చి మరో జన్మనిచ్చారు" అన్నాను ఉత్సాహంగా. అయితే ఆ డాక్టర్ మాట్లాడలేదు సరికదా నిరసనగా ఓ చూపు విసిరాడు.

"నీకు మరో జన్మనిచ్చింది మరో దేవతరా" గొణిగినట్టు అంది అక్క.

"మరో దేవతా? ఎవరక్కా ఆ దేవత?... ఓ సారి చూపించు. కాళ్ళంటి నమస్కరిస్తాను" అన్నాను మనస్ఫూర్తిగా.

"నువ్వు ఆవిడకి నమస్కరించాలంటే నువ్వూ పై లోకానికి వెళ్ళాలి. ... లేకపోతే ఏవిటయ్యా? బతికున్న వాళ్ళు రెండు కళ్ళూ తీసి నీకు అమర్చారనుకున్నావా? ఆవిడ కోరిక మీదే నీకా రెండు కళ్ళు దక్కాయి" అంటూ విసురుగా వెళ్ళిపోయాడు డాక్టరు.

అతను మాట్లాడిన మాటకి తెల్లబోయాను. అంతే కాదు, కోపం కూడా వచ్చింది.

"ఛ! పేషెంట్‌తో ఎలా మాట్లాడాలో చేతగాని ఈయనా ఓ డాక్టరేనా? అయినా ఆపరేషన్ సక్సెస్ అయినందుకు ఆనందించక ఆముదం తాగినట్టు మొహం పెడతాడేం?" అంటూ విసుక్కున్నాను.

"ఆయన బాధ ఆయనది. కూతురిలా చూసుకునే నర్స్ పోతే ఆనందంగా ఎలా ఉంటాడు?" గంభీరంగా అంది అక్క.

"ఏవిటి? నాకు కళ్ళు డొనేట్ చేసింది ఆయన నర్సా? అలా చెప్పు! ఇంతకీ వాళ్ళవాళ్ళకి ఏ మాత్రం ముట్టచెప్పావేంటి?" అన్నాను కాస్త వ్యంగ్యంగా. కళ్ళు వచ్చేసరికి నాలోని అహం తిరిగి విజృంభించింది.

నా మాటలకి అక్క ఓసారి తీక్షణంగా చూసి..

"పైసా తీసుకోలేదు" అంది.

"అదేవిటి?" నిజంగానే విస్తుపోయాను.

"ఇంతకీ నీకు నేత్రదానం చేసింది ఎవరో తెలుసా?"


"అదే... ఆ డాక్టరుగారి నర్స్..."

"ఆఁ ఆ నర్సే.... దుర్గ!"

"దుర్గ?"

"అవును దుర్గే. పదిహేనేళ్ళ క్రితం నువ్వు అమానుషంగా కాటు వేసిన దుర్గ.

## ఓ ఇంటిదైన రాశి



రాశి ఇన్నాళ్ళూ సొంత గూడు అంటూ లేకుండా ప్రశాంత్ కుటీర్‌లో ఉంటోంది. కానీ ఇప్పుడు ఆ అవసరం లేకుండా సొంత ఫ్లాట్ కొనుక్కుంది. ఈ ఫ్లాట్ అన్నపూర్ణా స్టూడియోస్ దగ్గర. హాస్యనటుడు ఎల్.బి.శ్రీరామ్ కూడా అక్కడే ఓ అపార్ట్‌మెంట్ కొనుక్కున్నాడు. ఇలా రాశి ఓ ఇంటిదైందన్నమాట.

మాయమాటలతో మభ్యపెట్టి పువ్వులా నలిపి పారేసిన దుర్గ! ఆనాడు నిన్ను, నీ పరువుని కాపాడిన పిచ్చి దుర్గ!" అరిచినట్టు అంది అక్క.

నేను బిగుసుకుపోయాను. అక్కలో అంత కోపం నేను ఏనాడూ చూడలేదు. పదిహేనేళ్ళ పల్లె పడుచు దుర్గ రూపం కళ్ళముందు నిల్చింది.

దుర్గ మా పాలేరు మల్లన్న కూతురు. చక్కని రూపం. ఆ పిల్ల కళ్ళలోకి చూస్తుంటే తిండి, నిద్ర గుర్తురావు. ఎప్పుడూ గలగల నవ్వుతూ నవ్విస్తూ ఉంటుంది. మా ఇంట్లో పనిపాటలు చేస్తూ ఇంట్లో పిల్లలాగే తిరిగేది. ఆమెకి నేనంటే చాలా ఇష్టం అని నేను గ్రహించకముందే ఆమె మీద మోజు పెరిగిపోయింది. వంటరిగా కనిపించినప్పుడల్లా ఆమె కళ్ళని గురించి పొగిడేవాడ్ని.

"పోండి చినబాబూ!..." అంటూ సిగ్గుపడిపోయేది. ఆ కళ్ళలో ఎన్నో భావాలు. చదివినా ధైర్యం చాలేది కాదు. కారణం మల్లన్న పెద్ద తండా నాయకుడు. వాళ్ళకి కొన్ని కట్టుబాట్లు ఉండేవి. వాటిని కాదనే అధికారం మహా మహా వాళ్ళకే లేదు. అదీ గాక కూతురంటే మల్లన్నకి ప్రాణం. అందుకే ఆమెని తాకే ధైర్యం చెయ్యలేకపోయాను. క్రమేపీ ఆమెని పొందాలనే కోరిక వటవృక్షంలా పెరిగిపోయింది.

ఆ రోజు అట్లతద్ది. ఊళ్ళో అంతా హడావుడిగా ఉంది. పెద్దలు వ్రతాలకి సిద్ధపడుతుంటే కన్నెపిల్లలు తెల్లవారు ఝామున నాలుగింటికే లేచి చక్కగా ముస్తాబై ఆనవాయితీ ప్రకారం మీగడ, పెరుగు లాంటి వాటితో భోజనాలు చేసి, గోరింటాకుతో ఎర్రగా పండిన చేతులకి నూనెలు ఛాసుకుని, తాంబూలం వేసుకుని ఎర్రని నాలుకని చూసుకుని చెరువు ఒడ్డున ఉన్న రావిచెట్టుకి కట్టిన ఉయ్యాలకేసి పరుగులు తీశారు. ఆకాశాన్నంటేలా ఉయ్యాలలూగారు. ఆడపిల్లలాడుకునే ఆటలన్నీ ఆడుకున్నారు. చివరగా కళ్ళకి గంతలు కట్టుకుని దొంగాట ప్రారంభించారు. ఆ పల్లె పద్ధతులన్నీ తెలిసిన నేను వాళ్ళకన్నా ముందే లేచి చెరువు దగ్గరున్న చెట్ల వెనక నిల్చున్నాను. ఎలాగైనా దుర్గని ఒక్కసారి ముద్దు పెట్టుకోవాలని నా ఆశ. నా ఉనికిని గ్రహించని కన్నెపిల్లలు ఉత్సాహంగా ఆడుకుంటున్నారు. కాస్సేపటి తర్వాత దుర్గ వంతు వచ్చింది. ఆమెకళ్ళకి గంతలు కట్టారు మిగతావాళ్ళు. ఆపై తలో మూలకీ పరుగులు తీశారు ఆమెనాట పట్టిస్తూ. దుర్గ తడుము కుంటూ నేనున్న చెట్టుకేసి వచ్చింది. నాకు ఎక్కడలేని ఉత్సాహం వచ్చింది. ఎర్రని ఆమె పెదవులు రుచి చూడమంటూ ఆహ్వానిస్తున్నాయి. అంతే! క్షణం ఆలస్యం చేయకుండా ఆమె ముందుకెళ్ళాను. ఆమె నన్ను పట్టుకుని కళ్ళగంతలు విప్పి నన్ను చూసి బిత్తరపోయింది. గభాల్న వదిలెయ్యబోయిన ఆమెను నేనొదల్లేదు. పొదివి పట్టుకుని చెట్టు వెనక్కి తీసుకెళ్ళి తనివితీరా ఆ పెదవుల్ని ముద్దాడాను. నాకిష్టమైన కళ్ళపై పెదవులాన్చాను. ఆమె తప్పించుకుందామని విఫలయత్నం చేసింది. బతిమాలింది, వదిలెయ్యమంది. అయినా అప్పుడామెను వదలడం నా వల్ల కాలేదు.

"నేనంటే నీకిష్టం లేదా?" అన్నాను ఆమెని మరింత అదుముకుంటూ.

ఆమె మాట్లాడలేదుగాని, ఇష్టమే అన్న భావం నేను కనిపెట్టేశాను.

"నాకు తెలుసు-నేనంటే నీకిష్టమే!" అన్నాను ఆమె పెదవుల్ని ముద్దాడుతూ.

"మీరంటే ఇష్టమే కానీ, మీరిలా చేయడం ఇష్టంలేదు!" అందామె దూరంగా జరగడానికి ప్రయత్నిస్తూ. నేను వదల్లేదు. వదిల్తే ఇలాంటి అవకాశం మళ్ళీ రాదని నాకు తెలుసు. అందుకే...

"దుర్గా! నువ్వంటే నాకు ప్రాణం. నీ కళ్ళలోకి చూస్తూ ప్రాణాలొదలమన్నా వదులుతాను. రేపే మన విషయం మా డాడీకి చెప్పి వారంలోగా నిన్ను పెళ్ళి చేసుకుంటాను" అన్నాను నమ్మకంగా. ఆడవాళ్ళని పడెయ్యడానికి 'పెళ్ళి' అనే మాట బ్రహ్మాస్త్రం అని నాకు తెలుసు. నా ఊహ తప్పలేదు.


"నిజంగానా చినబాబూ?" అంది ఆశగా.


"ఒట్టు!" అంటూ ఆమె చేతిలో చెయ్యి వేశాను. ఆమె మైమరచిపోయింది. ఆ ఛాన్స్ నేనొదులుకోలేదు. ఎన్నాళ్ళనుంచో ఆశగా ఎదురు చూసిన అవకాశాన్ని ఆనందంగా ఆరాటంగా ఉపయోగించాను. ఆమె పొందులో అమర సుఖం పొందాను. తృప్తిగా లేచాను. ఆమె చెంపలు కందిపోయాయి.

అప్పుడే ఘోరం జరిగిపోయింది. ఊళ్ళోని ఆడా, మగా, చిన్నా, పెద్దా అంతా అక్కడికొచ్చేశారు. మల్లన్న అతని వాళ్ళు నిప్పులు కురిపిస్తూ మా ఇద్దర్నీ ఈడ్చుకెళ్ళి మా నాన్నముందు నిల్చోబెట్టారు. జరిగింది విని మా వాళ్ళంతా బిగుసుకుపోయారు. ఒణికిపోయారు.

అక్కడి ఆ గూడెపు ఆచారం ఇలాంటి తప్పు చేసిన వాడు ఆ పిల్లని పెళ్ళి చేసుకోవాలి. లేకపోతే గుండు గీయించి గాడిదనెక్కించి చెప్పుల దండ మెళ్ళో వేసి ఊరేగించాలి. పాపం చేసిన వాడి కుడి చెయ్యి అమ్మవారి ఎదురుగా నరికెయ్యాలి. వాళ్ళ ఈ ఆచారాన్ని పోలీసులు సైతం ఆపలేక వదిలేశారు.

ప్రస్తుతం నా పరిస్థితి అది. మా అమ్మా,





## అభ్యంతరం లేదు

'గోల్‌మాల్' చిత్రంతో జె.డి.చక్రవర్తికి హీరోయిన్‌గా రంగప్రవేశం చేసిన అందాలభామ నేహ. ముంబై నుండి దిగుమతి చేసుకున్న ఈ భామ లక్కీగా తెలుగు సినిమాలో ఛాన్స్ కొట్టేసింది. తరువాత వి.వినాయక్ దర్శకత్వంలో 'దిల్' చిత్రంలో నితిన్ సరసన నటించింది. ఈ రెండు చిత్రాల మీద నేహ భారీగా ఆశలు పెట్టుకుంది. అందం అంతగా లేకపోయినా మంచి ఫిగర్‌తో ఆంధ్రా ప్రేక్షకులను ఆకట్టుకోలదని దర్శక, నిర్మాతలు భావిస్తున్నారు. ఎక్‌పోజింగ్‌కు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్న నేహకు టాలీవుడ్‌లో సక్సెస్ లభించడం పెద్ద కష్టం కాదేమో!

అక్కా వాళ్ళు ఏడుపు మొదలుపెట్టారు. మా నాన్న మల్లన్న తదితరుల్ని బతిమాలుతున్నాడు డబ్బాశ చూపుతూ. అయినా వాళ్ళు ఒప్పుకోలేదు. దుర్గని నేను పెళ్ళాడి తీరాలని పట్టుపట్టారు. అయితే ఓ గూడెపు పిల్లని, అందులో తమ పాలేరు కూతుర్ని చేసుకోవడానికి మేమెవ్వరం సిద్ధంగా లేం. అలా అని వాళ్ళ శిక్షకి భయమూ పోలేదు.

అందరూ గోలగోలగా వాదించుకుంటుంటే దుర్గ నా దగ్గరికొచ్చి నా కళ్ళలోకి చూస్తూ.

"నేనంటే ఇష్టమనీ, పెళ్ళి చేసుకుంటాననీ చెప్పారుగా చినబాబూ!" అంది అమాయకంగా.

"ఛీ.... ఛీ.... నువ్వంటే ఇష్టమేమిటి? నీ కళ్ళంటే ఇష్టం" అన్నాను కంపరంగా.

"అయితే మా పిల్లని చేసుకోవా?" అరిచాడొతను.

"ఊఁహు..."

"అయితే ఏర్పాట్లు కానీంద్రా!" అన్నాడింకొకతను.

మా నాన్న పోలీసుల్ని పిలవడానికి ఫోన్‌కేసి వెళ్తుంటే ఒకతను లాగిపడేసి ఫోర్ వైర్ కట్ చేశాడు. మా పై ప్రాణాలు పైనే పోయాయి.

అయితే అప్పుడే ఓ చిత్రం జరిగిపోయింది.

"నాన్నా! అతన్నొదిలేయండి! అతను చేసుకున్నా, నేనతన్ని చేసుకోను" అంది దుర్గ. అంతా బిత్తరపోయారు. ఏదో చెప్పాలని ప్రయత్నించారు. అయినా ఆమె వినలేదు.

"ముందతన్ని వదిలెయ్యండి. అతన్నేమైనా చేస్తే తెల్లారేసరికి నా శవం గంగానమ్మ చెర్లో ఉంటుంది" అంటూ వెళ్ళిపోయింది దుర్గ. మేం తేలిగ్గా ఊపిరి తీసుకున్నాం. ఊరు ఊరంతా మమ్మల్ని శాపనార్థాలు పెడుతూ వెళ్ళిపోయారు. దుర్గ మొండితనం గురించి తెలిసినవాళ్ళకి అంతకన్నా మార్గం తోచలేదు. అంతేకాదు ఆ సంఘటన తర్వాత వాళ్ళలోని ఆ ఆచారం కూడా పోయింది. ఇంత జరిగిన ఆ ఊళ్ళో ఉండలేక మేం హైదరాబాద్ మకాం మార్చేశాం. మా వాళ్ళ సంగతేమోగానీ, నేను దుర్గని గురించి ఏనాడో మర్చిపోయాను. ఇన్నాళ్ళకి, ఇన్నేళ్ళకి మళ్ళీ దుర్గ విషయం వచ్చింది. ఎందుకో మనసంతా చేదుగా అయిపోయింది.

"దుర్గ చచ్చిపోయిందా?" అన్నాను మెల్లిగా.

"అవును! మామూలుగా కాదు. ఆత్మహత్య చేసుకుని".

"వ్వాట్?!" అదిరిపడ్డాను.

"అవును... నువ్వు కాదన్న ఆ పిల్ల మళ్ళీ పెళ్ళి చేసుకోలేదు. చదువుకుని ఈ హాస్పిటల్‌లో సిస్టర్‌గా పనిచేస్తోంది. ఆమె మంచితనం, నిజాయితీ, పనిలోని నైపుణ్యత అందర్నీ ఆకట్టుకున్నాయి. ఆ డాక్టర్‌కి ఆమె బిడ్డతో సమానం. యాక్సిడెంట్ అయిన నిన్ను ఆమె గుర్తించింది. నీ కళ్ళు దెబ్బతిన్నాయని కూడా గ్రహించింది. ఒంటి మీద కిరోసిన్ పోసుకుని నిప్పంటించుకుంది. తన కళ్ళని నీకు డొనేట్ చెయ్యమని డాక్టర్ని వేడుకుంది. అతని చేత ప్రామిస్ కూడా చేయించుకుంది. నీ కోసం ఆమె కళ్ళే కాదురా. ప్రాణాలు కూడా కోల్పోయింది. పిచ్చిది! నిన్నెంతగా ఆరాధించకపోతే ఇంత త్యాగం చేస్తుంది?! ఇప్పుడు నువ్వు చూస్తున్న ఆ దేవత కళ్ళతోనేరా!" ఆవేశం, దుఃఖం నిండిన గొంతుతో అంది అక్క.

నేను శిలనే అయిపోయాను. నాలోని శక్తినంతా ఎవరో లాగేసినట్టు ఫీలయ్యాను. డాక్టర్‌కి నా మీద అంత కోపం, చిరాకు ఎందుకో అప్పుడర్థమయింది. నా కళ్ళల్లో నీళ్ళూరాయి.

"ఊఁ తర్వాత తీరిగ్గా ఏడుద్దువుగానీ, నీ కట్లు విప్పాక ఈ కవర్ నీకిమ్మని చెప్పి మరీ పోయింది దుర్గ" ఏహ్యంగా ఓ చూపు చూసి ఓ చిన్న కవర్‌ని అతని మీద పడేసి వెళ్ళిపోయాడు గుమ్మం అతవల్నించి అంతా గమనిస్తున్న డాక్టర్.

ఒణుకుతున్న చేతులతో దాన్ని విప్పి చూశాను.

చినబాబూ! నా కళ్ళంటే మీకిష్టంకదూ! అందుకే వాటిని మీకిచ్చి నేనెళ్ళిపోతున్నాను. ఇది త్యాగం అనుకోకండి. ఇందులో నా స్వార్థం కూడా ఉంది. ఊహ తెలిసినప్పటి నుంచీ మీరంటే నాకిష్టం. అలా మిమ్మల్ని చూస్తుండాలని ఆశ!.. పదిహేనేళ్ళుగా మిమ్మల్ని చూళ్ళేదు. ఇప్పుడు మీ దగ్గరే ఉన్నాయి కాబట్టి ఎప్పుడూ మిమ్మల్ని చూస్తూనే ఉంటాను. ఆ తృప్తి నాకు చాలు. మీ కళ్ళలో నీళ్ళకి మాత్రం చోటివ్వకండి. నాలా కళ్ళు కథలు చెప్పాలి. చెప్తాయి. ఎందుకు చెప్పవు? మరవి నా కళ్ళేగా!

సెలవు...

దుర్గ. ❁

## చిరు-అమీషాల జోడి

**ప**వన్ కల్యాణ్‌తో జోడి కట్టిన అమీషా ఇప్పుడు బిగ్ బ్రదర్ చిరంజీవితో జోడీ కడుతోంది. శ్రియ పేరును మాత్రం అధికారికంగా ప్రకటించారు. కానీ మరో హీరోయిన్‌గా నమ్రత లేదా సిమ్రాన్ నటిస్తున్నట్లు వార్తలు వచ్చాయి. కానీ మెగాస్టార్ సరసన అమీషా నటిస్తోందన్న వార్తలు టాలీవుడ్‌లో బలంగా వినిపిస్తున్నాయి. తెలుగులో మహేష్, చిరంజీవిలతో తమిళంలో విజయ్‌తో నటిస్తూ అమీషా దక్షిణాదిలో తనకో స్థానాన్ని కైవసం చేసుకునే ప్రయత్నంలో ఉంది.

